యువత పుస్తకాలు చదవాలి

ట్రాఫిక్ డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ యువతకి సూచన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ శనివారం స్థానిక కోట జంక్షన్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో విశాలాంధ్ర బుక్ హౌస్ సంచార గ్రంథాలయాన్ని ట్రాఫిక్ ధర్మవరపు విశ్వనాథ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పుస్తకాలు కొన్నారు. అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ పాఠకుల్లో నేను కూడా ఒకడినని తెలిపారు. నాకు పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టమని అన్నారు. నేటి యువత పుస్తకాలకి దూరమై సోషల్ మీడియా కి దగ్గరైపోయారని అన్నారు. సోషల్ మీడియాలో విజ్ఞానం కంటే యువతని అజ్ఞానం వైపు, అశ్లీలం వైపు నడిపిస్తుంది అని తెలిపారు. అందుకే యువతరం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని తెలిపారు. విశాలాంధ్ర బుక్ హౌస్ ఎందరో చరిత్రకారులు పరిశోధనలను, సామాజిక సంస్కరణకై పోరాడిన సంస్కర్తలను, చైతన్య దీప్తమైన రచనలను, బాషా, సాహిత్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకై ఎలుగెత్తి చాటిన వీర యోధుల ప్రయోగాలను, ప్రయాణాలను, జానపద కళలను వెలికి తీసి ప్రజారంజకం గావించిన ప్రజా కళాకారులను 1953లో ఉద్భవించిన విశాలాంధ్ర భుజానకి ఎత్తుకొని మోసింది. వేలాది గ్రంథాలను వెలువరించి ఆంధ్ర ప్రజానీకానికి అపూర్వ సేవలందించింది అని కొనియాడారు. నెల రోజుల పాటు కొనసాగబోయే విశాలాంధ్ర బస్సు సంచార గ్రంధాలయంలో అన్నిరకాల పుస్తకాలు లభ్యమవుతాయి కాబట్టి అందరూ తప్పనిసరిగా సందర్శించి పుస్తకాలు కొనుక్కోవాలి అని ప్రజలకి సూచించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఐ లోవరాజు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలి గౌరి నాయుడు, విశాలాంధ్ర బుక్ హౌస్ ఉద్యోగి వేణు, పోలీస్ శాఖ వారు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ లో రూ. 18లక్షలు మంజూరు

బానాదిలో చురుగ్గా జరిగిన పనులు

పనులను పరిశీలించిన ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ, సర్పంచ్ లు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం రూ.18లక్షలు జల జీవన్ మిషన్ లో మంజూరు చేయగా గ్రామ సర్పంచ్ కర్రి యశోద సారథ్యంలో చురుగ్గా పనులు చేపట్టారు. గ్రామాలలో దాదాపుగా 80శాతం మేరకు ఇంటింటి కోలాయిల పనులు పూర్తి చేయగా ఇంకా సుమారు 200 ఇళ్ళకు ఇంటింటి కొళాయి ల పనులు ఇంకా చేపట్టాల్సి ఉంది. త్వరలో ఆ పనులను కూడా పూర్తి చేస్తామని అందుకు అధికారులు కూడా సహకరించాలని ఆమె కోరారు. ఈమేరకు శనివారం గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ దేవి, గ్రామ సర్పంచ్ కర్రి యశోద, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరు లు గ్రామంలో చేపట్టిన జల జీవన్ మిషన్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ దేవి మాట్లాడుతూ గ్రామంలో అందరికీ ఇంటింటి కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా చేసేందుకు వీలుగా అదనపు రక్షిత మంచినీటి పథకం నిర్మాణం కోసం సిఫారసు చేయటం జరిగిందని చెప్పారు.

ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత

ఉత్తరాంధ్ర జిల్లా భవాని దీక్ష సేవపరులు మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-భోగాపురం: ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఉత్తరాంధ్ర జిల్లా భవాని దీక్ష సేవా పరులు పులపా మల్లేశ్వరరావు అన్నారు. మండలం లోని భవాని దీక్ష దారులు భారీఎత్తున ద్విచక్ర వాహనాలతో రథయాత్ర నిర్వహించారు. గూడెపు వలసలో ప్రారంభమైన ఈ యాత్ర దల్లి పేట బైరెడ్డిపాలెం, రెడ్డి కంచేరు, రామచంద్ర పేట , ముంజేరు మీదుగా భోగాపురం చేరుకుంది. అక్కడ నుంచి జాతీయ రహదారి మీదుగా సవరవెల్లి, రావాడ, తూడెం మీదుగా పిన్నింటి పాలెం వద్ద ముగించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో అత్యధికంగా భవాని మాలలు ధరిస్తు న్నారన్నారు. అలాగే ప్రతి మండలంలో భవాని మాలదారులు పూజలు చేసుకు నేందుకు, ఉండడానికి సామాజిక భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతామని అన్నారు. భవాని దీక్షాపరులు అందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి అంతరాలయ దర్శ నానికి అనుమతించేలా అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. కార్యక్రమంలో కొల్లి అప్పలరాజు, మిరప బంగారి, జిల్లా అధ్యక్షులు సుధా కృష్ణ, కర్ణపు అబద్ధం, కొయ్య ఎర్రయ్య రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కొల్లి సూరిబాబు, కొమ్మూరి రామకృష్ణ, కొచ్చర్ల గోవింద, సిరపు గురునాథరెడ్డి, చంద్రయ్య, కొయ్య శివారెడ్డి పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వమే జగనన్న ప్రభుత్వం

మంత్రి బొత్స సత్యన్నారాయణ

విశాలాంధ్ర-మెరకముడిదాం :రాష్ట్రంలో పేదలు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. శనివారం నాడు సాతాంవలస లో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ, అలాగే సచివాలయం, రైతుభరోసా నూతభవనాలును ప్రార%శీ% భించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ఏర్పచేసిన దగ్గరునుండి అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గతంలో ఎటువంటి చిన్న పనికైనా మండల కేంద్రానికి వెళ్లే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సచివాలయం లోనే అన్ని సేవలు అందుతున్నాయన్నారు. రాజకీయాలుకు అతీతంగా పథకాలు అందించే ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డిది అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలులో చదువు అందుతుందన్నారు.తల్లితండ్రులు మీపిల్లలును ప్రభుత్వ పాఠశాల లో చదివించాలని కోరారు. విద్యార్థులు చదువు కోసం ప్రభుత్వం అమ్మఒడి, విద్యా దీవెన, విద్యా వసతి, ఫీజు, విద్యా కానుక మొదలగు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టటం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అభివృద్ధి సూన్యమన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీపురుపల్లి నియోజక వర్గం అభివృద్ధి చెందింది అంటే వై ఎస్ జగమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మంత్రి బొత్స సత్యన్నారాయణ ప్రత్యేకంగా నిధు లు వెచ్చించి అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలువున్నాయో తెలియని నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంద న్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన. చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అములు అవుతున్నాయని, ఈ పథకాలు ను చూసి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు అమలుచేసేందుకు సిద్ధంగా వున్నారని అన్నారు. పేదలుకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, లంచాలకు తావులేకుండా లబ్దిదారుని ఖాతా లో డబ్బులు జమ చేయటం చరిత్రలో ఇదే ప్రథమమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ నాగలక్ష్మి , మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాల రావు, ఎస్ వెంకట రమణరాజు, కె వెంకట రావు,తహసీల్దార్ విజయభాస్కర్, పంచాయతీ రాజ్ ఏఈ హరికృష్ణ, సర్పంచ్ లు, ఎం పి టి సి లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 4ఎబి

ఏఐటీయూసీ, రోటరీ క్లబ్ , ఎన్అర్ఐ ఆసుపత్రి

సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం పెంపొందింఎ వచ్చుని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక గంటి ప్రసాదం స్మారక భవనం నందు అంతర్జాతీయ రోటరీ సంస్థ డిసెంబర్ నెలను వ్యాధులు-నివారణ-నిర్ధారణ-చికిత్సనెలగా నిర్వహించడంలో భాగంగా బొబ్బిలి రోటరీ క్లబ్, ఎన్నాస్పిటల్ యాజమాన్యం సంయుక్త నిర్వహణలో ఏఐటీయూసీ బొబ్బిలి నియోజకవర్గ సమితి సౌజన్యం తో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రోటరీ అధ్యక్షులు జె సి రాజు ఎన్ఆర్ఐ సీఈఓ సింద్రీ శ్రీనివాసన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బుగత అశోక్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ లు నిర్వహించారు. ముఖ్యఅధితి గా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పాల్గొని ఉచిత వైద్య శిబిరం రిబ్బన్ కట్ చేసి మొదటిగా ఎమ్మెల్యే శంబంగి డాక్టర్ రామ్ కుమార్ చే బి పి ని పరీక్ష చేయించుకొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఏయే వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించటం వల్ల ప్రజలకు ముఖ్యంగా పేదలకు, మధ్య తరగతి ప్రజలకు,శ్రామికులకు ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు ను అభినందనలు తెలిపారు.ఎన్ఆర్ఐ హాస్పిటల్ రెసిడెంట్ డాక్టర్ రామ్ కుమార్ ఎమ్మెల్యే శంబంగి ను సత్కరించారు. అనంతరం రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ వారి అభ్యర్ధన మేరకు వారి సౌజన్యం తో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జనరల్ మెడిసిన్ వైద్యులు, స్త్రీల మరియు ప్రసూతి వైద్యులు, కాన్సర్ వ్యాధి నిపుణులు , పిల్లల వైద్యనిపుణులు, దంత వైద్య నిపుణులు ,గుండె సంబంధిత వ్యాధి నిపుణులు హాజరై రోగులను పరీక్షించారని అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించామని అన్నారు ఈ ఉచిత వైద్య శిబిరానికి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే 229 మంది రోగులకు వైద్యులుచికిత్సలు అందించారని అన్నారు. అలాగే గోకుల్ ఫార్మసీ కాలేజ్ ఫార్మా డి విద్యార్థులు ఈ వైద్య శిబిరం లో సేవలను అందించారు. లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో హెచ్ ఐవీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోటరీ అధ్యక్షులు జె సి రాజు హాజరైన డాక్టర్స్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ అప్పల రాజు , ఏఐటీయూసీ జిల్లా నాయకులు అశోక్, కె రామ కృష్ణ, ఒమ్మి రమణ, అవినాష్, చంద్రి నాయుడు, సోమేశ్, రామకృష్ణ , ఎన్ అర్ ఐ సిబ్బంది ఏఐటీయూసీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపులో రైతుల ఇబ్బందులు గుర్తించండి

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-జామి: ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరుగుతోం దని, ఈసమయంలో రైతులకు ధాన్యం తరలింపు, అనుమతులు విషయంలో ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించి వారికి సహకరించాలని వ్యవసాయశాఖకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి సబ్బవరపు అరుణ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రఘురాజు పలు శాఖలపై సమీక్ష చేసారు. సమావేశంలో ప్రధానంగా వ్యవసాయశాఖపై పూర్తి స్థాయిలో సమీక్ష చేసారు. ప్రస్తుతం రైతులు పడుతున్న ఇబ్బందులను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్‌తోపాటు తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్‌లు సమాధానమిచ్చారు. రైతుల ధాన్యాన్ని సమీపంలోని గంట్యాడలో ఉన్న మిల్లులకు తరలించడం జరుగుతోందన్నారు. నిభందనల మేరకు తరలింపు ప్రక్రియ చేస్తున్నామన్నారు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే సున్నా వడ్డీ పథకంపై ప్రజలలో ఎటువంటి ప్రచారం జరగడం లేదని, ఈపథకంపై ఆయా గ్రామాల్లో సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పించాలని జెడ్‌పిటిసి గొర్లె సరయు వెలుగు ఎపిఎం మధుమహేష్‌కు సూచించారు. మండలంలో హౌసింగ్ ప్రగతిని ఎఇ చలుమూరి వెంకటరావు వివరించగా, విద్యాశాఖ ప్రగతిని ఎంఇవో జయశ్రీ తెలిపారు. అలాగే జామి, అలమండ పిహెచ్‌సి వైద్యాధికారులు తమ శాఖ పనితీరును వివరించారు. ఈసమావేశంలో వైస్‌ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, ఎంపిడిఓ ఎం.సతీష్‌తోపాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతేనే అభివృద్ధి చెందగలదని వేరే ప్రత్యామ్నాయం లేదని టిడిపి బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని ఆగూరు గ్రామంలో శనివారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర పాలనపై విసుగు చెందిన ప్రజానీకానికి చంద్రబాబు రాకతో విముక్తి కలుగుతుందని ఆయన రూపొందించిన మేనిఫెస్టోనీ ఇంటిం టికి వెళ్లి వివరించారు. అనంతరం వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన పలు కుటుంబాలకు సాలువాకప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ,మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ విశ్వ ప్రసాద్, గొర్లిముసలి నాయుడు, యం.పి.టి.సి సిద్ధల లక్ష్మీ మాజీ వైస్ సర్పంచ్ చొక్కాపు సన్యాసి నాయుడు శరకాన రామానాయుడు ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బొత్స ఇంటి ముట్టడి కి అంగన్వాడీ ల యత్నం

విశాలాంధ్ర-విజయనగరం: తమ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ అంగన్వాడీలు శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి బొత్స ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. ముందుగా కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు మీదుగా కోరాడ వీధిలో ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటికివరకు ర్యాలీ నిర్వహించారు. బొత్స ఇంటిమార్గంలో పోలీసులు మొహరించి, అడ్డుకో వడంతో అంగన్వాడీ లంతా రోడ్డుపై బైఠాయించారు. అయితే.మంత్రి బొత్స సత్యనారాయణ ఇంట్లో లేరని, కుటుంబ సభ్యులు మాత్రమే వున్నారని పోలీసులు ,తెలపగా ,బొత్స లేకపోయినా ,,కుటుంబ సభ్యులకైనా వినతి పత్రం అందిస్తామని తెలిపి అంగన్వాడీ లు ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. .పోలీసులు అడ్డు కోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు పోలీసులను నెట్టుకుని ముందుకు దూసుకెళ్లారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ నాయకులను బొత్స ఇంటికి వెళ్లేందుకు అనుమతిం చడంతో అంగన్వాడీ లు వినతిపత్రం అందించి వెనుతిరిగారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి, అధ్యక్ష కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ, సి ఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు టి వి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ లు మాట్లాడుతూ అంగన్వాడీ లు గత 19 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీ ల డిమాండ్ల పరిష్కారం చేశామని చెప్పడం,తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.తమ సమస్యల పరిష్కారానికి బొత్స చొరవ తీసుకోవాలని,లేకపోతే తగిన.మూల్యం చెల్లించక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు బి.సూర్యనారాయణ,యు ఎస్ రవికుమార్,బి.రమణ, మాణిక్యం,శ్యామల,కృష్ణమ్మ వెలాదిగా తరలి వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

ఆదివాసీ న్యాయ మహా అభియాన్

కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర- శృంగ వరపుకోట : ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్ర మంపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ సాధికార అధికారి టి.చంద్ర శేఖరరావు కోరారు. కిల్తంపాలెం పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో ఆదివాసీ గదబ తెగకు చెందిన 36 కుటుంబాలకు శనివారం గ్రామసభ ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కేంద్ర ప్రభుత్వ పథకం గురించి వివరించారు. పివిటిజి సమూహాలకు చెందిన పేద గిరిజనులు ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు, ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి, విద్యుత్, పౌష్టికాహారం, ఆరోగ్యం, జీవనోపాధి మెరుగు పర్చడం, నైపుణ్య వికాసం, నాణ్యమైన విద్య, గ్రామంలో రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని అర్హులంతా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఇ. సి.హెచ్.చినబాబు, మండల సమన్వయ కర్తలు టి.కృష్ణ, వి.సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-కొమరాడ: కోటిపాం జడ్పీహెచ్ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బస్సు సౌకర్యం కల్పించాలంటూ శనివారం జడ్పిహెచ్ హై స్కూల్ దగ్గర మండల సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి విద్యార్థులతో కలిపి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కరోనా ముందు వరకు ఈ స్కూలు చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఒక స్టూడెంట్ బస్సు ఉండేదని కరోనా తర్వాత బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ విద్యార్థులు తల్లిదండ్రులు అనేకసార్లు పార్వతిపురం ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ కనీసం స్పందించకపోవడం చాలా దోరణమని ఆయన అన్నారు సాయంత్రం స్కూలు విడిచిన తర్వాత విద్యార్థులు రోడ్లపై చాలాసేపు వేచి ఉండటం పరిస్థితి ఏర్పడింది ఒకవైపు నది మరోవైపు రైల్వే ట్రాక్ ఇంకొక వైపు అంతర్జాతీయ రహదారి ఉండటంతో విద్యార్థులకు ఏ క్షణం జరుగుతుందో అనే భయాందోళనలో పిల్లలు తల్లిదండ్రులు ఉన్నారని కనీసం ఇప్పటికైనా పార్వతిపురం ఆర్టీసీ డిఎం స్పందించి విద్యార్థులకు ఒక ప్రత్యేక బస్సు కల్పించవలసిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు లేదంటే భవిష్యత్తులో విద్యార్థులు తల్లిదండ్రులు అంతర్జాతీయ రహదారిపై తీవ్ర ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు పల్లంట్ల జగదీష్ తన సొంత సొమ్ముతో 200 మంది వృద్ధులకు రగ్గులు శనివారం పంపిణీ చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నెల్లిమర్ల జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ లోకం మాధవి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లను అమ్ముకోవద్దారు. తెలుగుదేశం జనసేన పార్టీ ప్రభుత్వం వస్తే రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అందుకు రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.వృద్ధులకు, మహిళలకు రగ్గులు ఇచ్చిన జగదీశ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్ల రాంబాబు, పిడుగు జోగారావు, బొల్లు త్రినాథ్, సిరిగుడి వెంకటేష్, అడపా సుబోషణరావు, జమ్మి రాజు, శేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులు గ్రామ బాట

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల సంఘం వలస పంచాయతీ సీతంపేట గిరిజన గ్రామంలో రెండవ విడత గ్రామ బాట నిర్వహించిన జన సైనికులు ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట గ్రామాన్ని సందర్శించగా ఆ గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలను గురించి చెప్తుంటే మా హృదయం చలించిపోయిందన్నారు గ్రామ ప్రజలను ఉద్దేశించి జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూర్ మణి మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకి పది కిలోమీటర్లు దూరంలో ఉన్న గ్రామానికి కనీస మౌలిక సదుపాయాల లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు స్థానిక శాసనసభ్యులు గత ఎన్నికల్లో సిసి రోడ్లు ఇంటింటికి కొలాయి డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని అన్నారు ఈమధ్య గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవే మాటలు చెప్పారని ఈ ఊరు నుంచి గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి వెళ్లాలంటే రోడ్లు బాగోలేని కారణం చేత చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామంలో చదువు చెప్పడానికి వెళ్లే మాస్టారు రోడ్లు బాగోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జోగారావు గారు సంబంధిత అధికారులు మా సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ముగిసిన ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ శిక్షణ



విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యంజిల్లా ఎన్జీఓ కార్యాలయంలో నిర్వ హిస్తున్న ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ శిక్షణాకార్యక్రమం శనివారం ముగిసింది .ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సాగుచేస్తున్న రైతులకు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు పి.షణ్ముఖరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో రెండు రోజులు పాటు పీజీఎస్ సర్టిఫికెట్ శిక్షణా తరగతులు నిర్వహించారు.డిపిఎం పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ ఈసర్టిఫికేట్ ఏవిధంగా ఆన్లైన్ చేయాలి, పీజీఎస్ లోకల్ గ్రూపుల ఎలా ఏర్పాటు చేయాలి, రైతులు తీసుకోవాల్సిన పాటించవలసిన నియమాలు గురించి చెప్పారు. అదేవిధంగా ఈసర్టిఫికెట్ రైతుకి మాత్రమేకాదని, భూమికి మరియు పంటలుకు వర్తిస్తుందని, రైతువారీగా మరియు గ్రూప్ వారీగా (పి జి ఎస్) పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టమ్ ఈ సర్టిఫికెట్ చేయించుకుంటే రైతు స్వంతగా తమ పంటను మార్కెట్ లో గాని ఇతర ప్రాంతాలలో గానీ,ఆన్లైన్ లో కానీ అమ్ముకోవచ్చన్నారు. మొదటి సంవ త్సరం ఇచ్చే గ్రీన్ సర్టిఫికెట్ రెండు సంవత్సరాల వరకు వుంటుందని, ఆతరువాత ఇచ్చే బ్లూ కలర్ సర్టిఫికెట్లను పూర్తిగా ఆర్గానిక్ పంటగా పరిగణిస్తారని ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు చెప్పారు. కావున ప్రకృతి వ్యవసాయ గ్రామాల్లో ఉన్న రైతులకు పిజిఎస్ సర్టిఫికెట్ చెయ్యాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఏడిఏ శారద మాట్లాడుతూ నేటి సమాజంలో ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి ప్రాధాన్యత ఉందని ఈ పీజీఎస్ సర్టిఫికేట్ భవిష్యత్తులో ఉపయోగపడుతుందని, కావున భూమిని పాడు చేయకుండా రైతు మంచి ప్రొడక్ట్ వచ్చేలా చూసుకోవాలి అని మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలు పురుగు మందుల వాడకుండా అందరూ పండించేటట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో వుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కౌన్సిలర్ అనూష, డిపిపి ఎం .మానస, ట్రైనర్ వై.తిరుపతిరావు, ఎన్ ఎఫ్ ఏ లు దేవిప్రసాద్, శ్రీనువాసురవు, శారద, అన్నపూర్ణ, శోభ,మాస్టర్స్ ట్రైనర్స్, సీఆర్పీలులు, రైతులు పాల్గొన్నారు.

జనవరి 4 జరిగే పింఛన్ల పంపిణీ విజయవంతం చేయాలి

డిప్యూటీ సీఎం పిడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మక్కువ/పార్వతీపురం: మక్కువ మండలంలో జనవరి 4 జరగబోయే పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిడిక రాజన్నదొర అన్నారు. శనివారం మధ్యాహ్నం మక్కువ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సచివాలయ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావుడి రంగనాయుడు జెడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాస్‌నాయుడు ఎంపీడీవో సూర్యనారాయణ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

పీవీటీజీల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట: పీవీటీజీ జాతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటుందని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి శ్రీనివాస్ శాంఫ్రే అన్నారు. శనివారం సీతంపేట మండలంలోని కీసరజోడు పంచాయతీలోని ఎదురువలస గ్రామంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మల్లిఖార్జునరెడ్డితో కలిసి పర్యటించారు. పీఎం జన్మన్ పథకం ద్వారా పీవీటీజీ గ్రామాలకు త్రాగునీరు, రహదారి, గృహ నిర్మాణాల సౌకర్యం, విద్య, వైద్యంతో పాటు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకొంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని పీవీటీజీ ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ పథకం ద్వారా గృహ నిర్మాణాలకు రూ.2.30 లక్షలు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, ఎంపీడీవో గీతాంజలి, మండల స్థాయి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పిడిక రాజన్న దొరకు వినతిపత్రం



విశాలాంధ్ర-మక్కువ : మండలంలో అంగన్వాడి పై ప్రభుత్వం తప్పుడు ప్రచారం మానుకోవాలని జిల్లా ఉపముఖ్యమంత్రి మరియు గిరిజన శాఖ మంత్రి పిడిక రాజన్న దొర ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. గడిచిన 19 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం పనిగట్టుకుని తప్పుడు ప్రచారం నిర్వహిస్తుందని, చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి వీడికి రాజన్న దొర ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మక్కువ మండలం, కోన గ్రామంలో అంగన్వాడీల సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎల్ దానమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. వై .నాయుడు ,మండల అంగన్వాడి ప్రతినిధి బృందంతో కలిసి అందించారు. వైయస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలకు టఏ ,డిఏలు పూర్తిగా నిలిచిపోయాయని, నేటికీ విడుదల చేయని పరిస్థితి ఉందని ,తెలంగాణ కన్నా అదనంగా ఒక వెయ్యి వేతనం ఇస్తామని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారని, 4:30 సంవత్సరాలు ప్రభుత్వం పూర్తయిన నేటికీ వేతనాలు పెరుగుదల లేదని, అక్కలు, చెల్లెలు న ఆదుకున్న ముఖ్యమంత్రి అంగన్వాడీ అక్కలకు చెల్లెళ్లకు సంక్షేమ పథకాలు నిలిపేసారని, ప్రభుత్వం దృష్టికి ఇవన్నీ పలుమార్లు తీసుకెళ్లామని, పరిష్కారం చేయడానికి కృషి చేయలేదని తెలియజేశారు. రాష్ట్రంలో 19 రోజులుగా శాంతియుతంగా అంగన్వాడీలు న్యాయమైన సమస్యలుగా వేతనాలు పెంచాలని, అడుగుతుంటే ప్రభుత్వం ,మంత్రులు, ఎమ్మెల్యేలు అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని యూనియన్ ఖండిస్తుందని, వెంటనే న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసే దానికి కృషి చేయాలని, లేకుంటే జరిగే పోరాటాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. మంత్రివర్యులు సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నేను వెంటనే ఈ విషయాలన్నీ లేఖ రాసి తెలియజేస్తానని తెలిపారు. మండల అంగన్వాడీ సెక్టార్ నాయకులు బి జ్యోతి, గౌరీశ్వరి, గుండమ్మ, సుశీల ,సీత ,గిరిజన సంఘం మండల నాయకులు టి ప్రభాకర్ రావు, అంగన్వాడి మండల అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగన్వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -బెలగాం: రాష్ట్రంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు, కార్మికులకు సంఘీభావంగా శనివారం పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వై. మన్మదరావు, టి. జీవన్న, గొర్లి వెంకటరమణ, పి. శ్రీను నాయుడు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ అనేక రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం విచాం కరమని ఆందోళన వ్యక్తం చేశారు. 19 రోజులుగా అంగన్వాడీలు, 5 రోజులుగా మునిసిపల్ ఉద్యోగులు, 11 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని వీరితో చర్చలు జరిపాల్సిన ప్రభుత్వం చర్చలు జరపకుండా మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడానికి సిద్ధ పడకపోవడం దుర్మార్గమని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు .సమ్మె చేస్తున్న ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడి షోకాజ్ నోటీసులు ఇచ్చి క్రమశిక్షణ చర్యలకు పూనుకోవడం పట్ల ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు, ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని, నిర్బంధాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బివి రమణ, వి. ఇందిర, బి. లక్ష్మి, జి. జ్యోతి, శాంతి, ఐఎఫ్టియు నాయకులు సర్వేశ్వరరావు, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు బి. నరసింగరావు , ఎం. భాస్కరరావు, పి సంగం, మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు పి సన్యాసిరావు, జి. తులసి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు

సాధించాలి : ఆర్డిఓ హేమలత

విశాలాంధ్ర -పార్వతీపురం: పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాదించాలని, ప్రతి ఒక్కరు మొదటి తరగతిలో ఉత్తీర్ణులు కావాలని రెవిన్యూ డివిజినల్ అధికారి కె. హేమలత తెలిపారు. దత్తత పాఠశాల సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం కొమరాడ కెజిబివి పాఠశాలను ఆమె సందర్శించారు. తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారికి జరుగుతున్న బోధనను, నోటు పుస్తకాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదవాలని, పాఠ్యాంశాలలో అనుమానాలుంటే ఉపాధ్యాయులను అడిగి నివృతి చేసుకోవాలని తెలిపారు.

ఉత్తమ ఆటగాళ్లకు టీ షర్టు బహూకరణ

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు టీ షర్టలు బహుకరించారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా దబ్బిరాజుపేట గ్రామ సచివాలయం పరిధిలో రిజిష్టర్ చేసుకున్న క్రీడాకారులకు నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైనారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, క్రికెట్ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, బాట్స్ మన్ అలాగే బౌలర్ కు టీ షర్టులు బహుకరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఉత్సాహంతో కూడిన ఆటలను వెలికి తీసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నియోజకవర్గస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ కనబరిచే వారికి ఉత్తమ బహుమతులను బహుకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎం.పి.పి దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎం.పి.పి అడపా ఈశ్వరరావు, ఎం.పి.డి.ఓ పట్నాయక్ గారు, సచివాలయ సిబ్బంది, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

బతుకు తెరువుకోసం దుబాయ్ వెళ్ళి..

దుబాయ్‌లో జామి యువకుడు అకాల మరణం

వెళ్ళిన నెలరోజులకే చావు కబురు

మృతదేహాన్ని రప్పించాలని కుటుంబసభ్యుల వినతి

దుబాయ్‌లో మృతిచెందిన కొత్తలి బంగారునాయుడు

విశాలాంధ్ర-జామి: 'పొట్ట కూటికోసం ఇతర దేశాలకు వెళ్ళాలనుకున్నాడు. దుబాయ్ పోతే చాలా డబ్బులు సంపాదించవచ్చని, ఈ సొమ్ముతో తన ఇద్దరు కూతుళ్ళకు మంచి భవిష్యత్ ఉంటుందని భావించాడు. భర్త దేశంకాని దేశంలో పనికి వెళ్తానంటే ముందు అతని భార్య ఒప్పుకోలేదు. కానీ అతనితోపాటు మరో ముగ్గురు కలిసి వెళ్తున్నారని తెలిసి అసంతృప్తిగానే అంగీకరించింది. దుబాయ్ వెళ్ళేందుకు కూలి పనులు చేసి సంపాదించిన లక్షకు పైగా నగదును ఏజెంట్లుకు సమర్పించుకుని ఎట్టకేలకు దుబాయ్ వెళ్ళాడు ఆయువకుడు. వెళ్ళిన నెలరోజులకే నీభర్త చనిపోయాడనే చావుకబురు అందడంతో ఈ కుటుంబం ఒక్కసారిగా కూలబడి పోయింది..' కంట తడిపెట్టించే దారుణమప సంఘటన వివరాలిలా ఉన్నాయి..

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న కుటుంబ సభ్యులు

విజయనగరం జిల్లా జామి మండల కేంద్రానికి చెంది న బొడ్డు నాగరాజు, పీతల అప్పారావు, గండి ఎర్నా యుడలతోపాటు కొత్తలి బంగారునాయుడు (37) కూడా గతనెల 21వ తేదీన దుబాయ్ వెళ్ళారు. అంతకు రెండు నెలలముందుగానే స్థానికంగా జామిలో ఉన్న ఓఏజెంటు ద్వారా అన్ని రకాల ధృవ పత్రాలను చేయించుకున్నారు. అయితే దుబాయ్ చేరినప్పటినుంచి కొత్తలి బంగారు నాయుడు ఇంటికి ఫోన్ చేసి డబ్బులు లేవని పంపించమని భార్య ఎర్నామ్మను అడిగే వాడు. దీంతో ఆమె కొంతనగదును పంపించడం జరిగింది.అక్కడ వారు చేస్తున్న పనుల గురించి చెప్పలేదు. ఈనేపథ్యంలో ఈనెల 29న మద్యాహ్నాం రెండు గంటల సమయంలో జామినుంచి వీరిని దుబాయ్ పంపించడంలో ఏజెంటుగా వ్యవహరించిన సిహెచ్ .మహాలక్ష్మి గ్రామంలో ఉంటున్న బంగారునాయుడు భార్య వద్దకు వెళ్ళి నీభర్త మరణించాడని తెలిపింది. దీంతో ఒక్కసారిగా ఎర్నామ్మ కుప్పకూలిపోయింది. అనంతరం తేరుకుని కుటుంబసభ్యులకు, బంధువులకు సమాచారం అందించింది. తన భర్తతోపాటు వెళ్ళి వారిని ఫోన్‌లో సంప్రదించాలని ప్రయత్నించినా వారి ఫోన్‌లు పనిచేయకపోవడంతో దిక్కు తోచని స్థితిఉన్న ఆమె స్థానిక టీడీపీ నేత బండారు పెదబాబుతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ ఆవేదన తెలియజేసారు. వారి సూచన మేరకు శనివారం స్థానిక మండల తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసి తమ భర్త మృతదేహాన్ని తీసుకు వచ్చేందుకు సహకరించాలని కోరారు.

ఏం జరిగిందో తెలియని పరిస్థితి..

ఎంతో ఆరోగ్యంగా ఉండే బంగారునాయుడు ఏవిదంగా మరణించాడో తెలియకపోవడంతో స్థానికంగా కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి సమాచారం అందకపోవడంతో ఎవరిని అడగాలో ఈకుటుంబసభ్యులకు తెలియడంలేదు. తమకు సహాయం చేయాలని, నాభర్త మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించాలని బంగారు నాయుడు భార్య వేడుకుంటోంది..

జనవరి 2 నుండి ఆరోగ్య సురక్ష

రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కవరేజీ

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) రెండవ దశ జనవరి 2వ తేదీ నుండి ప్రారంభ మవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు తెలిపారు. ఇందుకు సంబంధించి కార్యచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని, నెలకు 72 శిబిరాలు జరుగుతాయని, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులను కేంద్ర డ్రగ్ స్టోర్ నుంచి గ్రామ, వార్డు సచివాలయానికి పంపించి అక్కడ నుండి బాధితునికి అందజేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయడం జరిగిందని, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణకు జిల్లాకు గుర్తింపు రావడం జరిగిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. జెఎఎస్ ను గ్రామీణ స్థాయిలోనే ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించే దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత సెప్టెంబర్ 30 నుండి ప్రవేశపెట్టి 292 క్యాంప్ లు నిర్వహించగా మొత్తం 1,29,191 మందికి ఆరోగ్య తనిఖీలు చేపట్టగా వీరికి 9,178 మంది బిపి, 4,572 మంది షుగరు వ్యాధిగ్రస్తులకు చికిత్స ఇవ్వడం జరిగిందన్నారు. వీరిలో 2,547 మందిని రిఫర్ చేయగా 2,316 మందికి చికిత్స పూర్తయిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా జెఎఎస్ లో మొత్తం 18,773 మందికి కళ్ళ తనిఖీలు నిర్వహించగా 1,260 మందికి కేటరాక్ట్ సమస్య గుర్తించడం జరిగిందని 392 మందికి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయని, 1,229 మందికి కళ్ళ జోళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద రూ.25 లక్షలకు కవరేజీ పెంచడం జరిగిందని, ఆరోగ్య శ్రీ యాప్ ను అందరూ డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో 1,71,179 కార్డులు వచ్చాయని, వాటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మరో 80 వేల కార్డులు వస్తున్నాయని

చెప్పారు. ప్రతీ ఒక్కరి ఆరోగ్య స్థితి నివేదికల ఆన్లైన్ కు సంబంధించి ఇంతవరకు 8,19,664 మందికి హెల్త్ ఐడిలు క్రియేట్ చేయడం జరిగిందన్నారు. గత సం. తక్కువ కాలంలోనే ఎక్కువ హెల్త్ ఐడిలు చేసినందుకు గాను జిల్లాకు గుర్తింపు వచ్చిందన్నారు. జిల్లాలో అధిక శాతం గిరిజన, మారుమూల గ్రామాల దృష్ట్యా మాతా,శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వస్తున్నామని ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 12,293 గర్భిణీలను నమోదు చేయడం జరిగిందని, ఇందులో 9,767 మందికి ప్రసవం (డెలివరీ) పూర్తయిందన్నారు. గర్భిణీలకు ప్రతీ నెలా పిఎంఎస్ఎంఎ కార్యక్రమం ద్వారా పూర్తి స్థాయి ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 11,508 మంది పిల్లల నమోదు జరిగిందని, ఎంఆర్ఐ 1, 2 లో 97 శాతం టీకా పూర్తి చేశామన్నారు. నవజాత శిశువుల ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపడం జరుగుతుందని శిశు మరణాలు రేటు తక్కువగా నమోదు అయినందుకు గాను జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చి ప్రశంసించడం జరిగిందన్నారు. రక్త హీనత నివారణకు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్త హీనత నివారణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సచివాలయం స్థాయిలో జి.ఎస్.డబ్ల్యూ టీం లు వేసి అంగన్వాడీ, ఎఎన్ఎం, మహిళా పోలీస్ ఒక బృందంగా, మండల స్థాయిలో ఎంపిడిఒ పర్యవేక్షణలో రక్తహీనతగా గుర్తించిన వారికి క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం తీసుకునేలా హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు ఈ బృందం కార్యచరణ చేపట్టి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారికి క్షేత్ర స్థాయిలోనే సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. స్కూల్, హాస్టల్ విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేపట్టి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించడం జరుగుతుందని, కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. క్షయ, కుష్టు నిర్మూలన కార్యక్రమాల క్రింద జెఎఎస్ ద్వారా 3,095 మందికి కళ్ళె పరీక్షలు నిర్వహించగా 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు అందజేయడం జరిగిందని, వీరికి పోషకాహారం నిమిత్తం ప్రతీ నెలా 500 రూ. చికిత్స అందుతున్న కాలంలో ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. 6,66,564 మందిని సర్వే చేయగా 276 మందిని లేప్రసీ లక్షణాలు గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,60,553 మలేరియా,డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 482 మందికి మలేరియా, 230 డెంగ్యూ జ్వరాలు గుర్తించడం జరిగిందని అన్నారు. నివారణ చర్యల్లో బాగంగా 280 గ్రామాల్లో స్ప్రేయింగ్ నిర్వహించి, 29,6334 దోమ తెరలు పంపిణీ జరిగిందన్నారు. ప్రతీ పిహెచ్సి లో ఇద్దరు వైదులు ఉన్నారని, జిఓ-143 ప్రకారం 14 మంది వైద్య సిబ్బంది ఉన్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం క్రింద గత సంవత్సరం అక్టోబర్ 21 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా దీర్ఘకాలిక రోగాలైన షుగరు, బిపి వ్యాధిగ్రస్తులకు, అదేవిధంగా సాధారణ రోగాల చికిత్స గ్రామీణ స్థాయిలో అందజేయడం, తద్వారా వారి జీవన ప్రమాణం మెరుగు పడిందన్నారు. జిల్లాలో 29 వాహనాల ద్వారా ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన విబిఎస్ వై ప్రోగ్రాం ద్వారా గ్రామీణ స్థాయిలో ఇప్పటివరకు 42,838 మందికి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. రోజుకి ఎనిమిది క్యాంప్ లు నిర్వహిస్తున్నామని అన్నారు.

కోవిడ్ జాగ్రత్తలు పాటించాలి

ప్రస్తుతం కోవిడ్ వ్యాప్తిలో ఉన్నందున ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటించాలని, శానిటైజేషన్ చేసుకోవాలని, లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా ఎం. నారాయణరావు, ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్మోహనరావు, డా. ఎం. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షులు ఏజెన్సీ పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీ పురం మండలంలో డిసిసి అధ్యక్షులు సింహాచలం ఏజెన్సీ పర్యటన సందర్భంగా పూర్వం నుండి ఉన్న కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాలకు వెళ్లి కలవడం జరిగింది. విలేకరులతో మాట్లాడుతూ మన అమ్మ షర్మిలమ్మ వస్తుంది పూర్వ వైభవాన్ని తీసుకువస్తుంది. ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అరికట్టేందుకు మనందరం కలిసి చేయి చేయి కలిపి ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర-పార్వతీ పురం/గుమ్మలక్ష్మీ పురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో శనివారం హెచ్‌గ్రౌండ్ వద్ద నిర్వహించిన ఆడదాం ఆంధ్రలో కోనగూడ, ఎల్విన్ పేట జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ లో 10 ఓవర్లలో 120 రన్స్ చేసి ఎల్విన్ పేట జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల వారు క్రీడాకారులు వచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సాల్మన్ రాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు స్థానిక సర్పంచ్ స్రవంతి, సచివాలయం సిబ్బంది, పీఈటీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం: ఆడుదాం ఆంధ్రా క్రీడలు మండలంలోని జోగమ్మ పేటలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల మైదానంలో, సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో, బూర్జ, గాదెలవలస, నిడగల్లుగ్రామాల్లో జరుగుతున్నాయి.ఆడుదాం ఆంధ్రాలో క్రీడలు క్రికెట్, వాలీబాల్ , బ్యాడ్ మింటన్, ఖో ఖో, కబడ్డీ ఆటలు ఆడటం జరుగుతుందని ఎంపిడిఓప్రసాద్ చెప్పారు.21గ్రామ సచివాలయంలలో గల క్రీడాకారులకు టీ షర్టులు, టోపీలు అందజేసినట్లు ఎంపిడిఓ ప్రసాద్ చెప్పారు.జోగమ్మపేట, సీతానగరం, బూర్జ, నిడగల్లు, గాదెలవలస, ఆర్ వెంకమ్మపేట, మరిపివలసలలో శనివారం జరుగుతున్న క్రీడలను ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీరమణ, ఎస్ఐ ఎం.రాజేష్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ప్రజా ప్రతినిదులు, సచివాలయం సిబ్బంది,వ్యాయామ ఉపాధ్యాయులు,వివిద సచివాలయంల సిబ్బంది, సెక్రటరీలు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంతోనే

ఆంధ్రా భవిష్యత్తుకి నాంది

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఆంధ్రా భవిష్యత్తుకి నాంది అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి అన్నారు. శృంగవరపుకోట పట్టణం, శ్రీనివాసకాలనీలో 18వ బూత్ 4వ వార్డులో వార్డు మెంబెర్ పెదగాడ రాజు, గుడుపు బ్రహ్మాజీ, కాపుగంటి వాసు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శృంగవరపుకోట నియోజ కవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ భాగంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ, కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తామని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితమని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణపు సౌకర్యం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు

3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, జెడ్పిటీసీ అభ్యర్థి భీసెట్టి అరుణ, శృంగవరపుకోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, మాజీ వైస్ నానిగిరి రమణాజీ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, వార్డు మెంబెర్ పెదగాడ లక్ష్మి, బూత్ కన్వీనర్లు పెదగాడ రాజు, గుడుపు బ్రహ్మాజీ, వసంత సత్యారావు, గనివాడ అప్పారావు, క్రిస్టియన్ మైనార్టీ కార్యదర్శి కోసూరు వీరభద్రరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కొత్త బగ్గాం గ్రామంలో సచివాలయ ఆవరణలో శనివారం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేస్తున్న గూర్చి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు పర్యవేక్షణలో వాహనము ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజలు మోడీని మరల ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు అవగాహన కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్బికే ప్రారంభం



విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గజపతినగరం శాసనసభ్యులు అప్పల నరసయ్య శనివారం ప్రారంభించారు అన్ని రకాల సేవలు రైతుల వద్దకే అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడి రాజు వ్యవసాయ శాఖ ఏడిఏ కే మహారాజన్ ఏవో సిహెచ్ ధనలక్ష్మి ఎంపీడీవో కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీతో ప్రతీ ఇంటి సందర్శన

విశాలాంధ్ర-పార్వతీపురం: నియోజక వర్గంలో మూడు మండలాల్లో, పురపా లక సంఘంలో ప్రతీ ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటి-భవిష్యత్తుగ్యారంటీ కార్యక్ర మాన్ని ముమ్మరంగా చేస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర తెలిపారు.శనివారం పలు గ్రామాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. లక్ష్యాలు నెరవేర్చేందుకు టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు దృష్టి సారించాలని సూచించారు.ఇంటింటికి వెళ్లి కరపత్రా లను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయనతో పాటు టీడీపీ నాయకులు బోను దేవీచంద్రమౌళి,గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, పోల సత్యనారాయణ,రౌతు వేణుగోపాలనాయుడు, జి.చంద్రమౌళి, నారాయణరావు, భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీ సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో అంగన్వాడీలసమ్మె 19వరోజుకు చేరింది.రోజుకొక రీతిలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు.శనివారం స్థానిక పెదభోగిలి గ్రామ సచివాలయం వద్ద తమ సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీ ఈఓ గేదెల వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సెక్టార్ లీడరు ఎం సునీత, అంగన్వాడీలు సుజాత,లక్ష్మి,సుగుణ, సిటు నాయకుడు వెంకటరమణ, రెడ్డి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా జై కిసాన్ జై భారత్ దినోత్సవ వేడుకలు.....

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం పట్టణ శివారులో గల శ్రీ చైతన్య పాఠశాలలో జై కిసాన్ జై భారత్ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి భారతదేశానికి వెన్నుముక రైతు అని, రైతే రాజు అని అన్నదాత లేని దేశం దుర్భిక్షం అని కర్షకుల గొప్పతనాన్ని వారి శ్రమ నైపుణ్యాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థుల చేత భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు రైతు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంతమంది ఉత్తమ రైతుల్ని గౌరవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టి. వెంకటేశ్ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మాట్లాడుతూ నాణ్యమైన పంటలు ఎలా పండించాలో పిల్లలకి వివరించారు. ఎజిఎం సురేష్ మాట్లాడుతూ రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆర్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సుభిక్షం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలను రూపొందించి వారిని గౌరవించుకుంటుందని ఈ సందర్భంగా కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. జగదీష్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కొరకు అందరూ ఆలోచించి వారిని సమాజంలో గౌరవించుకోవాలని వారి శ్రమకు పంటకు సరైన ధరను నిర్ణయించినప్పుడే ఆనందంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. డీన్ పి. సుదర్శన్ మాట్లాడుతూ రైతు క్షేమంగా ఉంటేనే ఆ దేశం రామరాజ్యం అవుతుందని అటువంటి రాజ్యం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జ్ రవికుమార్, టెన్త్ ఇంచార్జ్ మహేష్, ప్రైమరీ ఇంచార్జ్ సంధ్య, శ్రీలత, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇంచార్జ్ అనూష, ఉపాధ్యాయ, ఉపాద్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



వైకాపా ఎన్నికల హామీల్లో 85% నెరవేర్చలేదు

టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వైకాపా ఎన్నికల హామీల్లో 85% నెరవేర్చలేదని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శృంగవరపుకోట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం మేరకు నవరత్నాలు, వైకాపా మేనిపెస్టో, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన ఎన్నికల హామీల్లో నెరవేర్చని ఫెయిల్ పుస్తకాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తునట్లు చెప్పారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు 730 కాగా, వీటిలో అమలు చేసినవి కేవలం 109, అంటే 15% మాత్రమే అని అన్నారు. 99% హామీలు వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందని గొప్పలు చెప్పుకోవడం నిలువెత్తు మోసాలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే చెల్లుతుందని విమర్శించారు. 85% హామీలు విస్మరించి రాష్ట్ర ప్రజలను నమ్మిం చి, వంచించడమేనా జగన్ రెడ్డి నీతి, నిజాయితీ, నిబద్ధత అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ఎంత మోసగాడో, ఎంత పచ్చి అబద్దాలకోరో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలియజేయడానికే తెలుగుదేశం పార్టీ ఈ పుస్తకం విడుదల చేసిందని వెల్లడించారు. శృంగవరపుకోట నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వివరిస్తామన్నారు. ప్రతి ఏటా జనవరిలో యువత భవిత కోసం జాబ్ క్యాలెండర్ విడదల చేస్తానని చేయలేదు. తాటిపూడి, రైవాడ రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలోని ఎస్.కోట, వేపాడ మండలాలకు సాగు నీరు, త్రాగు నీరు సమస్యలు ఇస్తామని ఇవ్వలేదని గుర్తుచేశారు. 8 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి, ప్రజలు నడ్డి విరిచేవిధంగా వడ్డన చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నమ్మించి మోసాలు చేసి జగన్ మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికలో ఇంటికి పంపించాడని ప్రజలందరూ సిద్దముగా ఉన్నారని ఆమె అన్నారు. అనంతరం ఆమె తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలిసి ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, జెడ్పిటీసీ అభ్యర్థి భీసెట్టి అరుణ,

శృంగవరపుకోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, మాజీ వైస్ నానిగిరి రమణాజీ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు & ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వార్డు మెంబెర్ పెదగాడ రాజు, వసంత సత్యారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం మండలం అంట్లవార గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు వరి నూర్పిడి యంత్రం కిందపడి మరణించిన విషయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనా యుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ప్రమాదానికి గల కారణం అడిగి తెలుసు కున్నారు.వైయస్సార్ జీవిత భీమా ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు,బూరి తవిటి నాయుడు,వైసీపీ నాయకులు హాజరయ్యారు.

జిల్లా అభివృద్ధిలో 2023 ఏడాది కీలకం

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లా అభివృద్ధిలో 2023 సవత్సరం కీలకపాత్ర పోషించిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సమగ్రమైన జిల్లాగా రూపాంతరం చెందుటకు, అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో 2023 సంవ త్సరం బాగా సహకరించిందని, 2024 నూతన సంవత్సరం కూడా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. 2023 సంవత్సరంలో అభివృద్ధి లక్ష్యసాధనలో పూర్తిస్థాయి దృష్టి సారించామని తద్వారా మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఈ ఏడాది ఇప్పటివరకు 1.08 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఇదే సమయానికి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. రూ.132 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రూ.58 కోట్లు చెల్లించామని, మిగిలిన మొత్తం మూడు రోజులలో జమ కానుందని అన్నారు. గృహ నిర్మాణ రంగంలో మంచి అభివృద్ధి సాధించి రాష్ట్రంలో 4వ స్థానంలో జిల్లా ఉందని తెలిపారు. జిల్లాలో పేదలందరికి ఇళ్ల క్రింద 27,142 గృహాలు మంజూరు కాగా దాదాపు 12,500 గృహాల నిర్మాణం పూర్తి అయిందని, పిఎంఎవై గ్రామీన్ క్రింద మరో వెయ్యి గృహాలు పూర్తి అయ్యాయని అన్నారు. వారం రోజుల్లో ఐదు వందల గృహాలు పూర్తి కానుందని ఆయన పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద రూ.44.73 కోట్లతో పనులు మంజూరు చేసామని అందులో 4.వందల పనులు పూర్తి అయ్యాయని, 1,413 పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ పనులకు రూ.12 కోట్లు చెల్లింపులు జరిగాయని వివరించారు. ప్రాధాన్యతా భవనాల పనులలో గ్రామ సచివాలయాల భవనాలు 125, రైతు భరోసా కేంద్రాలు వంద పూర్తి చేసామని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (వెల్ నెస్ కేంద్రం) 192 నిర్మాణంలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. రూ.1259 కోట్లతో రహదారులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి అదనంగా ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గిరిజన మండలానికి రూ.3 కోట్లు చొప్పున రూ.39 కోట్లు మంజూరు అయిందన్నారు. ఇందులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర చొరవతీసుకున్నారని చెప్పారు. 1,692 కిలోమీటర్ల మేర రహదారులు మంజూరు కాగా 230 కిలోమీటర్ల రహదారులు పూర్తి అయ్యాయని, రెండు వందల కిలోమీటర్లు ప్రగతిలో ఉన్నాయని వెరసి ఈ ఏడాది 430 కిలోమీటర్ల మేర రహదారులు వేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిపై రూ.307 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.50 కోట్లు అదనంగా మంజూరు చేసామని అన్నారు. వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది పూర్తి స్థాయిలో నియా మకం జరిగిందని చెప్పారు. ఫ్యామిలీ దాక్టర్ విధానం జిల్లాలో బాగా జరుగుతుందని వివరిం చారు. జిల్లాలో మాతృ, శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గించామని చెప్పారు. జిల్లాలో ప్రిసం 10 కార్యక్రమంను ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. వాక్సినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఏర్పాటు చేసిన సమయంలో మరణాల రేటు 28 ఉండగా ప్రస్తుతం 9 వరకు తగ్గిందని, మాతృ మరణాలు 165 నుండి 82కు తగ్గాయని చెప్పారు. గత ఏడాది మాతృ మరణాలు 16 ఉండగా ప్రస్తుతం 9 కు తగ్గిందని అన్నారు. వైద్య రంగంలో మౌళిక సదుపాయాల కల్పన పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. ఉద్యాన కళాశాల వద్ద వైద్య కళాశాల నిర్మాణంకు మట్టి పరీక్షలు జరిగాయని, డిజైన్ తుది రూపంలో ఉందని చెప్పారు. కురుపాం, భద్రగిరి, సీతంపేట సామాజిక ఆసుపత్రుల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు ఇంకా 20 శాతం మిగిలి ఉందని పేర్కొన్నారు. పార్వతీపురంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్నాయని చెప్పారు. మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి ఆధునీకరణ పనులు రూ.70 కోట్లతో జరుగు తున్నాయన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగిందని, 292 శిబిరాలు నిర్వహించగా 1,29,191 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారని చెప్పారు. 3,095 మందికి టిబి పరీక్షలు, ఆరు లక్షల మందికి లేప్రసి పరీక్షలు, 18,763 మందికి కంటి పరీక్షలు, 39,371 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. 1,232 మందికి కంటి పరీక్షలకు గుర్తించగా ఇప్పటి వరకు 400మందికి శస్త్ర చికిత్సలు జరిగాయని అన్నారు. వైఎస్ఆర్ చేయూత నాలుగవ విడతలో 77,995 మందికి జనవరి 5 నుండి రూ.146.39 కోట్లు పంపిణీ జరుగుతుందని, వైఎస్ఆర్ ఆసరా క్రింద జనవరి 23 నుండి 16,664 స్వయం సహాయక సంఘాలకు రూ.94.95 కోట్లు పంపిణీ జరుగుతుందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ క్రింద 40 వేల గృహాలకు ఇంటింటికీ కొళాయిలు వేశామని, ఈ వారంలో రెండు వేల ఇళ్లకు కొళాయి కనెక్షన్ ఇచ్చుటకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో కమ్యూనికేషన్ వ్యవస్థను పెద్ద ఎత్తున నెలకొల్పామని, మారుమూల గ్రామాలకు సెల్ ఫోన్ నెట్వర్క్ అందించామన్నారు. జిల్లాలో 182 సెల్ ఫోన్ టవర్లు మంజూరు కాగా 73 టవర్లు అందుబాటులోకి వచ్చాయని, జనవరి చివరి నాటికి 47 టవర్లు అందుబాటులోకి వస్తాయన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చి మారుమూల ప్రాంతాల ప్రజలు ప్రధాన జీవన విధానంలోకి అనుసంధానం అయ్యారని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో 2,540 మంది లబ్ధిదారులకు 1,947 ఎకరాల్లో డి - పట్టా భూములు పంపిణీ చేసామని, మరో 506 ఎకరాల్లో 681 మందికి పంపిణీ చేసే ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రీ సర్వే బాగా జరిగిందని, ఇందులో భాగస్వాములైన సిబ్బందిని అభినందించారు. 902 రెవిన్యూ గ్రామాలు జిల్లాలో ఉండగా 300 గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యిందని, భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ మెరుగు ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతకు "మై స్కూల్ మై ప్రైడ్" కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో గుర్తించి ఆ సబ్జెక్టులో మంచి మార్కులు వచ్చే విధంగా తర్ఫీదు, ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతోందన్నారు. 2023 సంవత్సరంలో విద్య, వైద్య, మౌళిక సదుపాయాలు, వ్యవసాయం తదితర రంగాల్లో గణనీయ ప్రగతి సాధించామని, ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, భాగస్వాములు అయిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

బకాయిలు చెల్లించే ఉద్దేశం ఉందా : పిఆర్టీయు

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని సాకుతో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, ఔట్సోర్సింగ్, పింఛన్ దారులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు బకాయి పడ్డ నిధులు విడుదల చేయకపోవడాన్ని ఏమనాలో అర్థం కావడం లేదని పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పి.ఆర్.సికు సంబంధించి సుమారు 6,200 కోట్లు, పిఎఫ్ ల కోసం సుమారు 1,000 కోట్లు, ఎపి జిఎల్ఐ కోసం సుమారు 300 కోట్లు పిఆర్సికి ముందు డిఎ ఎరియర్లు కోసం సుమారు 5,000 కోట్లు, సరెండర్ లీవ్ ల బకాయిలు 4,000 కోట్ల వరకు మొత్తంగా సుమారు 18 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని ఇప్పట్లో ఇచ్చే ఉద్దేశం ఉందా అని సూర్యనారాయణ అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కూడా ప్రభుత్వం విడుదల చేయవలసిన బకాయిల విషయంలో అశ్రద్ధ కనబరచడం ప్రభుత్వానికి మంచిది కాదని సూర్యనారాయణ హితవు పలికారు. ఇప్పటికే ప్రభుత్వం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్ దారులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఆంగ్ల నూతన సంవత్సర కానుకగా అయినా మొండి బకాయిలు విడుదల చేయాలని సూర్యనారాయణ కోరారు.

కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కొత్త బగ్గాం గ్రామంలో సచివాలయ ఆవరణలో శనివారం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేస్తున్న గూర్చి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు పర్యవేక్షణలో వాహనము ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజలు మోడీని మరల ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు అవగాహన కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

85% హామీలు ఫెయిల్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సీఎం జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు మేనిఫెస్టో పాదయాత్ర హామీల అమలులో 85% ఫెయిల్ పుస్తకాన్ని గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కే ఏ నాయుడు ఆవిష్కరించారు 199 ఇవ్వగా 17 హామీలు అమలు చేశారని 43 పాక్షికంగా 19 అమలకు నోచుకోలేదని అన్నారు ఈ కార్యక్రమంలో బోండ పల్లి మాజీ జడ్పిటిసి బందారు బాలాజీ గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు పార్టీ నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ గోవింద తదితరులు పాల్గొన్నారు.

నల్లని వస్త్రాలు వేసుకొని వినూత్న నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్వతీపురం మున్సిపల్ కార్మికుల 5వ రోజు సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం సమ్మె శిబిరం వద్ద నల్లని వస్త్రాలు వేసుకొని వినూత్నంగా నినాదాలు ఇచ్చి నిరశన తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, ప్రస్తుతం కౌన్సిలర్ ద్వారపురెడ్డి శ్రీదేవి,కౌన్సిలర్లు తాతపూడి వెంకటరావు, బదే గౌరినాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధాన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్ అందరికీ హెల్త్ అలవెన్స్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం, పడాల గాంధీ, మామిడి శివ, బంగారు రాజేష్, గుంట్రెడ్డి గంగయ్యలు, నాగవంశం మల్లేసు, బంగారు రవి, నిర్మల, ఇప్పలమ్మ, పాపులమ్మ, పడాల సంతు, వెంకన్న, సాయి, రవి, సత్తిరాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు,

అర్బన్ పీచ్ సీ భవనం ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘన

విశాలాంధ్ర-నెల్లిమర్ల : అర్బన్ పీహెచ్ సీ భవనం ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన నిర్వహించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో నిర్మాణం చేపట్టిన అర్బన్ పీహెచ్ సీ భవనం ప్రారంభోత్సవం సందర్భం గా శిలాఫలకంపై కేవలం జరజాపుపేట కౌన్సిలర్లు పేర్లు రాసి, నెల్లిమర్ల కౌన్సిలర్లు పేర్లు విస్మరించారని వైసిపి కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, బూర సుజాత ప్రశ్న లేవనెత్తారు. దీనికి వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మాట్లాడుతూ ప్రొటోకాల్ విషయం అధికారులకు సంబంధించిందని బదులిచ్చారు. అర్బన్ పీహెచ్ సీ కేవలం జరజాపుపేటకు సంబంధినది కాదని నెల్లిమర్ల నగరపంచాయతీకి చెందినది అని అసహనం వ్యక్తం చేశారు. అధికార పార్టీ కౌన్సిలర్లు పేర్లు శిలాఫలకం మీద లేకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో 2024-25 బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అలాగే పట్టణంలో బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని కన్యకాపరమేశ్వరీ ఆలయం, శ్రీకృష్ణ దేవాలయాలు నిర్మాణం చేపట్టడానికి స్థలం కేటాయించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కోఆప్షన్ సభ్యులు చిక్కాల సాంబశివరావు, కమిషనర్ బాలాజీ ప్రసాద్, కౌన్సిలర్లు, మేనేజర్ విశ్వేరరావు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్సై సురేంద్రనాయుడు



విశాలాంధ్ర-రామభద్రపురం: నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై సురేందర్ నాయుడు కోరారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లోఅయిన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా యువత రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేడుకలు అనేవి ప్రశాంతంగా సరదాగా జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి ఒకరిపై ఒకరు ఘర్షణలకు దిగకుండా అన్న తమ్ముల్లాగా కలిసి మెలిసిపోవాలని యువతకు సూచించారు. అలాగే వాహనాలు మద్యం సేవించి నడపకూడదని అన్నారు.

చిన్నయ్యపేట గ్రామ సచివాయం ఆవరణలో ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో వీధి చిన్నయ్యపేట గ్రామ సచివాయం ఆవరణలో ఆడుదాం ఆంధ్ర ఆటల్లో భాగంగా శనివారం పాములవలస సర్పంచ్ ప్రతినిధి చె వ్వ. ఈశ్వర్రావు దగ్గరుండి క్రికెట్, వాలిబాలు పలు రకాల ఆటల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల మధ్య వాగ్వివాదం

ముస్లిం మైనార్టీల కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్ ను కౌన్సిల్ హాల్ నుండి బయటకు పంపించిన మున్సిపల్ చైర్మన్ సావు

ఇందిరమ్మ కాలనీలో అవినీతిపై వారంల్లో నివేదికలు ఇవ్వకపోతే రిలే దీక్షలు : మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని

విశాలాంధ్ర -బొబ్బిలి: మున్సిపల్ కౌన్సిల్ సాదారణ సమావేశం కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. సాదారణ సమావేశం లో మున్సిపల్ అజెండాలో ఉన్న పలు అభివృద్ధి అంశాలపై మున్సిపల్ ఆర్ఐ సురేష్ బాబు సభ్యులుల కౌన్సిల్ అనుమతి కోసం చదివి వినిపించారు. మైనారిటీ కో ఆప్షన్ సభ్యుడు రియాజ్ ఖాన్ మాట్లాడుతూ స్మశాన వాటిక సమస్య పరిష్కారం చేయాలని, తన షాప్ తొలిగించారని మునిసిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు పై నిరసన తెలియజేయగా , ఎజెండా లో ఉన్న అభివృద్ధి అంశాలు తర్వాత సమస్యలపై చర్చించుకోవాలని ముందుగా మాట్లాడ్డం చైర్మన్ పై నిరసన తెలియజేయడంతో మున్సిపల్ చైర్మన్ వెంకట మురళి కృష్ణారావు మున్సిపల్ సిబ్బందిచే కో ఆప్షన్ సభ్యుడు ఖాన్ ను కౌన్సిల్ సాధారణ సమావేశం నుండి బయటకు గెంటివేశారు . మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాలు బయట నుండి మున్సిపల్ చైర్మన్ పై నిరసన అంటూ ప్లే కార్డు పట్టుకొని నిరసన కౌన్సిల సమావేశం ముగిసే వరకు తెలియజేశాడు. అనంతరం అధికార ప్రతిపక్ష కౌన్సిల సభ్యులు మున్సిపల్లో పలు అభివృద్ధి త్రాగునీరు, వీధి దీపాలు సమస్యల పైన తెలియజేశారు ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు రాంబార్ శరత్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు జరగటం లేదని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బదులుగా ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు సమాధానం ఇచ్చారు అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఇందిరామ కాలనీ అమ్మి గారి కోనేరు గట్టు తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సోషల్ మీడియాలోనూ పత్రికల్లోనూ వస్తున్నాయని దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేకు పార్టీని బంగంపరుస్తున్నారని అందుకు ఇందిరమ్మ కాలనీలో జరిగిన అవినీతిపైన, వివిధ చెరువుగట్టుపైన అక్రమ నిర్మాణాల పైన మున్సిపాలిటీకి చెందిన రిజర్వు స్థలాల పైన గత మూడు నెలలుగా నివేదికలు అడిగిన సంబంధంత మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని వారం రోజులు లాగా పూర్తిస్థాయిలో కోరిన సమాచారం నివేదికలు ఇవ్వాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతానని హెచ్చరించారు. టిడిపి కౌన్సిల్ సభ్యులు పారిశుద్ధ కార్మికులు చేస్తున్న ధర్నా పైన ప్రభుత్వానికి పంపించాలని చైర్మన్ దృష్టికి తెచ్చారు సమస్త రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని మనం చర్చించడం సరికాదని అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి, కౌన్సిల్ సభ్యులు పాలవలస ఉమామహేశ్వరరావు ఇంటి గోవిందరావు సోలాపూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ ఎఎంసి చైర్ పర్సన్ గా చిక్కాల అరుణ కుమారి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చిక్కాల అరుణ కుమారిని నియమించారు. ఈ మేరకు శనివారం అధిష్టానం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. చిక్కాల అరుణ కుమారి నెల్లిమర్ల మేజర్ పంచాయతీ సర్పంచిగా పనిచేశారు. ఆమె భర్త చిక్కాల సాంబశివరావు నెల్లిమర్ల మండల ఉపాధ్యక్షులుగా పదవి చేపట్టారు. ప్రస్తుతం నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులుగా కో ఆప్షన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ పదవి ఇచ్చిన జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుకి చిక్కాల ధన్యవాదాలు తెలిపారు. జనవరి 6వ తేదిన పూసపాటిరేగ ఎఎంసి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

గురువారం కొత్త ఫెన్షన్

మండల అభివృద్ధి అధికారిని రాధిక

విశాలాంధ్ర- పూసపాటిరేగ: వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రకటిం చిన అంచెలంచెలుగా పెరి గిన వృద్ధాప్య పెన్షన్ పథకం అమలులో భాగంగా జనవరి 3వ తారీకు మంగళవారం ముఖ్య మంత్రి ప్రారంభిస్తారు.తదుపరి రెండోరోజు గురువారం ఉదయం పూసపాటి రేగ మండలం లో లబ్ధి దారులకు వాలంటీర్ లు పెన్షన్ పంపిణీ జరుగుతుందని మండల అభవృద్ధి అధికారిని రాధిక తెలిపారు.

చక్కని ఆరోగ్యానికి వ్యాయామం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ప్రతి ఒకరు చక్కని ఆరోగ్యానికి నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఊపిరితిత్తులు కాపాడుకోగలమని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో కార్డియో పల్మనరీ పై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కని పోషక విలువలు వున్న ఆహారం, మంచి జీవనశైలి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యశాలకు వైద్యులు సివికెకె చైతన్య, శ్రీ లక్ష్మి నిపుణులు గా వ్యవహరించారు. పారా మెడికల్ విద్యార్థులు ప్రాధమిక చికిత్స లో నైపుణ్యం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ పి ఎస్ వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం ఎల్ ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ దయాల్, కళ్యాణ్, మజీద్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి వెయ్యి లడ్డూలతో అలంకరణ



విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండల కేంద్రమైన శృంగవరపుకోట శ్రీ గాయత్రి మాత ఆలయ ప్రాంగణంలో ఉన్న వెంకటేశ్వర స్వామికి శనివారం ఆలయ నిర్వాహకులు 1000 లడ్డూలతో అలంకరణ చేశారు. ధనుర్మాస శనివారం సందర్భంగా ఆలయ నిర్వాహకులు సురేష్ లక్ష్మి లు స్వామివారికి భక్తులు అందించిన లడ్డూలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు లడ్డూల అలంకరణలో ఉన్న స్వామిని భక్తులు చూసి తన్మయత్వం చెందారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారికి పూజలు చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-వేపాడ: పాఠశాలలో విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన నాడే ఉన్నత శిఖరాలకు చేరగలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భముగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణ, సమయపాలనతో విద్యను అభ్యసించాలని అన్నారు.దేశంలో మరే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఆలోచించని విధముగా, మన ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వ విద్య అందించేందుకు వినూత్నంగా ఆలోచిస్తూ, పిల్లల చదువుకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, అంగన్వాడీ పిల్లలు మొదలుకొని, ఉన్నత పాఠశాల పిల్లల విద్యార్థుల వరకు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించినపుడే విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని, పాఠశాలలో విద్యార్థులందరి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. కార్పొరేట్ స్కూళ్ళను తలదన్నే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదనే సదుద్దేశంతో నాడు-నేడు పథకం ద్వారా అన్నిరకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.విద్యార్థులకు చదవడం రాయడం బాగా నేర్పించాలని, ఎక్కువసేపు చదువడం సాధన చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎం.పి.పి అడపా ఈశ్వరరావు,వైసీపీ నాయకులు బొడ్డు శ్రీనివాస్.ఎం.పి.డి.ఓ పట్నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీవల్లి ఉపాధ్యాయ సిబ్బంది, సచివాల సిబ్బంది, పాల్గొన్నారు.

గడపగడపకి మన ప్రభుత్వం కొయ్యన్నపేట కంచెడవలస గ్రామాల్లో మంత్రి రాజన్నదొర పర్యటన

విశాలాంధ్ర-మక్కువ/పార్వతీపురం: మక్కువ మండలంలో కొయ్యనపేట పంచాయతీ కంచేడువలస గ్రామం ఈ రోజు శనివారంగడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గౌరవ గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర మరియు గౌరవ జడ్పిటిసి సభ్యులు మామిడి శ్రీనివాసనాయుడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మావుడి రంగునాయుడు పాల్గొన్నారు. అలాగే గడపగడపకు వెళ్లి దేశంలో ఏ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయమనివే విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అవినీతిరహిత పరిపాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో

సర్పంచ్ పోలా ఉమా మరియు వైసీపీ నాయకులు బురిడీ చిన్నా సర్పంచులు , ఎంపీటీసీలు , ఎంపీడీవో సూర్యనారాయణ ,తహశీల్దార్ సూర్యనారాయణ,విద్యా అధికారి ఇతర మండల అధికారులు మరియు సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మోడల్‌గా మెరకముడిదాం మండలం

మంత్రి బొత్స సత్యనారాయణ

సాతంవలసలో విద్యాశాఖ మంత్రి పర్యటన

రోడ్లు, సచివాలయం, ఆర్బీకె భవనాలు ప్రారంభించిన మంత్రి

అసైన్డ్ భూములపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ

సెర్ప్-ఉన్నతి ద్వారా మహిళలకు ఆటోల పంపిణీ

విశాలాంధ్ర-మెరకముడిదాం : జిల్లాలోనే అభివృద్ధిలో ఒక మోడల్ మండలంగా రూపొందుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు, విద్యాసంస్థలు, ఇతర కనీస వసతులన్నీ కల్పించడం ద్వారా యీ మండలం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మెరకముడిదాం మండలం సాతంవలసలో శనివారం పర్యటించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తో కలసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో సాగునీటి సౌకర్యం ఒక్కటే మిగిలి వుందని, అందుకు కూడా తగిన ఆలోచనలు చేస్తున్నామని చెప్పారు. సాతంవలస లో రూ.60 లక్షలతో ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సాతంవలస నుంచి పెరుమాలి వరకు రూ.2 కోట్ల ఎం.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించిన 3.3 కిలోమీటర్ల బి.టి.రోడ్డును, నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను మంత్రి ప్రారంభించారు. మండలంలో గతంలో అసైన్డ్ భూములు ప్రభుత్వం నుంచి పొందిన 722 మంది భూమిలేని నిరుపేదలకు 760 ఎకరాల భూమిపై శాశ్వత భూహక్కు పట్టాలు పంపిణీ చేశారు. సెర్ప్ - ఉన్నతి మహిళాశక్తి పథకంలో భాగంగా ముగ్గురు ఎస్.సి. మహిళలకు ఒక్కొక్కరికి రూ.3.03 లక్షల వ్యయంతో వడ్డీలేని రుణం కింద మంజూరు చేసిన ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సాతంవలస గ్రామంలోనే గత నాలుగున్నరేళ్ల కాలంలో దాదాపు రూ.20 కోట్లతో అన్ని వర్గాల వారి సంక్షేమానికి పలు పథకాలు అందించామన్నారు. సమాజంలోని పేదవారి గౌరవాన్ని పెంచడమే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ ధ్యేయమని, ముఖ్యమంత్రి గొప్ప మానవతావాది అని పేర్కొంటూ ఆయనకు ప్రజలు ఆశీస్సులు అందించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందని కుటుంబమే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయ సిబ్బందిని గ్రామస్థులకు పరిచేయం చేసి వారి ద్వారా అందుతున్న సేవలను సమీక్షించారు. గ్రామంలో పంట విస్తీర్ణం, ఏయే పంటలు పండిస్తారనే విషయాలను వ్యవసాయ సహాయకునితో సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు ఫించను మంజూరు చేయాలంటూ మంత్రికి విన్నవించగా వారికి ఫించను మంజూరుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని, అవసరమైతే వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ఫించను మంజూరయ్యేలా చొరవ చూపాలని సచివాలయ సిబ్బందిని, వలంటీర్లను ఆదేశించారు. ఆధార్‌లో వయస్సు తప్పుగా నమోదైన వారికి వాటిని సరిదిద్ది మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తదితరులు మాట్లాడారు. డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, చీపురుపల్లి ఆర్.డి.ఓ. బొడ్డేపల్లి శాంతి, పంచాయతీరాజ్ ఇ.ఇ. కె.జి.జె.నాయుడు, డి.ఇ. రమణమూర్తి, ఎంపిపి, జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కాంతులు వెదజల్లాలి

రాష్ట్ర షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ డా. శంకరరావు

విశాలాంధ్ర-పాచిపెంట: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు అన్నారు. పాచిపెంట మండలం పి కోనవలస గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరుగుతున్న అండర్ 17,19 బాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు - 2023 - 24 ముగింపు ఉత్సవాల్లో శనివారం ఎస్టీ కమీషన్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లో రాణించాలని తద్వారా శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. మానసిక వికాసం వలన అధ్యయనంపై దృష్టి కలుగుతుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యలు అభ్యసించుటకు శ్రద్ధ వహించాలని, విద్య వలన సామాజిక హోదా కలుగుతుందని చెప్పారు. క్రీడల్లో మంచి ఆసక్తి ఉన్న విద్యార్థులు పట్టుదలతో శ్రమించి ఆయా క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్ళాలని సూచించారు. విద్యార్థులు ఏకాగ్రత కలిగి ఉండాలని అందుకు సాధన చేయాలని చెప్పారు. శాసన మండలి సభ్యులు పి. రఘువర్మ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమని, క్రీడా స్ఫూర్తి గొప్పదని అన్నారు. పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం ఎంతో వెచ్చిస్తుందన్నారు. విద్యార్థులు చదువులోనూ, క్రీడల్లోను రాణించాలన్నారు. ఇష్టమైన రంగం ఎంపిక చేసుకొని పట్టుదల, ఓర్పుతో కృషి చేయడం మూలంగా అనుకున్నది సాధించగలరని అన్నారు. తమ కుటుంబాల స్థితిగతులు గుర్తెరిగి చదవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరవచ్చని, కుటుంబ పరిస్థితులు మారడంతో పాటు తరువాతి తరాలకు మంచి బాటలు వేసినవారు కాగలరని చెప్పారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి కె. శ్రీనివాసరావు, ఎంపిపి ప్రమీల, స్థానికులు దోల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రాధమిక సదుపాయాలు ఉండాలి

శత శాతం ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో గల అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతు లైన తాగు నీరు, టాయిలెట్లు, రాంప్ లు, లైట్స్, తదితర ప్రాధమిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వచ్చే మూడు రోజుల్లో సెక్టరల్ అధికారులు, ఎ ఈ ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేసి ప్రస్తుతం ఉన్నటువంటి మౌలిక వసతుల పై వాస్తవమైన, ఖచ్చితమైన నివేదికను జనవరి 4 వ తేదీ నాటికి అందించాలని సూచించారు. శనివారం ఎన్నికల ఆర్.ఓ లు, ఈ ఆర్ ఓ లు, సెక్టరాల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4 వ తేదీలోగా ఈ ఆర్ ఓ లాగిన్ లో అప్లోడ్ చేయాలని, అలా అప్లోడ్ చేసిన నివేదికను బట్టి ఏ ఏ పోలింగ్ స్టేషన్ కు ఏ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నివేదిక ఎన్నికల కమిషన్ కు పంపడం జరుగుతుందని, పూర్తి వెరిఫికేషన్ అనంతరం వాస్తవ రిపోర్ట్ అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి అవసరాలు లేవని, అన్ని వసతులు ఉన్నాయని భావిస్తే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లే భావించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. 80 శాతం పైబడి పోలింగ్ స్టేషన్లు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నందున సదుపాయాల కల్పనకు అవసరమయ్యే నిధులను పాఠశాల నిర్వహణ నిధుల నుండి ఖర్చు చేయాలని తెలిపారు. వెంటనే ఆయా హెడ్ మాస్టర్లతో మాట్లాడుకొని, స్కూల్ నిర్వహణా కమిటి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పనులన్నీ జనవరి 20 నాటికి పూర్తి చేసి మలి నివేదికను అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రైవేటు భవనాలలో ఉండే పోలింగ్ స్టేషన్ల కు గాను ప్రాధమిక సౌకర్యాల కల్పనకు భవనాల యజమానులతో మాట్లాడి ఏర్పాటు చేయించాలని తెలిపారు. క్లెయిమ్స్ , అభ్యంతరాల డిస్పోజల్ కు గడువు పెంచినందున పెండింగ్ ఉన్న దరఖాస్తులన్నిటినీ ఈ 10 రోజుల్లో పూర్తిగా డిస్పోజ్ చేయాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల వారు ఫైనల్ పబ్లికేషన్ కోసమే ఎదురు చూస్తున్నాయని, అందరి ఫిర్యాదులను , దరఖాస్తులను మరొక్క సారి పరిశీలించి పరిష్కారం చేయాలని తెలిపారు. శత శాతం తప్పుల్లేని ఓటర్ల తుది జాబితాను రూపొందిచాలన్నారు. ముఖ్యంగా మరణాలు, డూప్లికేషన్ , అనమోలీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బి.ఎల్.ఓ ల ను దగ్గర పెట్టుకొని ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా చూసి ఎ ఈ ఆర్ ఓ లు పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితాల్లో తప్పులుంటే వారే బాధ్యత వహించవలసి ఉంటుందని స్పష్టం చేసారు. ఈ సమావేశం లో జేసి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, దొర, సుధా రాణి, సెక్టరాల్ అధికారులు పాల్గొన్నారు.